క్లుప్తంగా

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపిచంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన కోరారు. అంతేగాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు ఏబీవీపీ నాయకులున్నారు.

ఇంద్రసేనారెడ్డికి నివాళి

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి ఇంద్రసేనా రెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. దీంతో మండల నాయకులతో సమాచారం తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దుగ్గెపల్లి గ్రామంలో మృతుడి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, సూదిని వెంకట్ రెడ్డి, రామచంద్రయ్య, ఠాకూర్ రెడ్డి, వినయ్ రెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చింతపల్లి : మేరు సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు వెన్నం శేఖర్, ఉపాధ్యక్షుడిగా మునగాల భూపాల్, ఎం. శ్రీనివాస్, ముప్పు కోటేశ్, మునగాల అశోక్, రాపర్తి సతీష్, ప్రధాన కార్యదర్శి రాజేశ్, కార్యదర్శులు పరమేశ్, చంద్రశేఖర్, ప్రమోద్‌కుమార్, వెంకన్న, స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శిగా శివ, ప్రవీణ్, సాయిరాం, నాగార్జున, గౌరవ అధ్యక్షుడిగా రేణుకుంట్ల వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మొక్కల పంపిణీ

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్ కాలనీలో తొమ్మిదో వార్డులో గురువారం మొక్కలు పంపిణీ చేశారు. ఇంటికి ఆరు మొక్కలు పండ్లు, నీడనిచ్చేవి, పూలమొక్కలను పంపిణీ చేశారు. విధిగా మొక్కలు నాటి పెంచాలని ఆ వార్డు కౌన్సిలర్ ఈ ర్ల రామకృష్ణ తెలిపారు. ఆయనతో పాటు ఆ వార్డుకు సంబంధించిన వారు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మాడుగులపల్లి : మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని తహసీల్దార్ జమీరొద్దీన్ సూచించారు. మండలంలోని తోపుచర్ల, ఇసుకబావిగూడెం, గండ్రవానిగూడాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. తాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్లు ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ రేణుక, బీఎల్‌ఓలు ఉన్నారు.

ఉద్యమకారులపై రౌడీషీట్లను ఎత్తివేయాలి

హాలియా : తెలంగాణ మలిదశ ఉద్యమకారులపై ఉన్న రౌడీషీట్లను తక్షణమే ఎత్తివేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వగ్ర వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్దార్ జయశ్రీ ఎదుట బైండోవర్ అయ్యారు. ఈ సందర్భంగా వగ్ర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సాగర్ నియోజకవర్గంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని పోలీసులతో లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావొస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం తమపై ఉన్న రౌడీ షీట్లు ఎత్తివేయకపోవడం దురదృష్టకరమన్నారు. బైండోవర్ అయిన వారిలో వగ్ర వెంకట్‌రెడ్డి, గుంటుక మధుసూదన్‌రెడ్డి, షేక్ హుస్సేన్, కోనేటి శ్రీను, వగ్ర రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఎన్‌ఎం, ఆశవర్కర్లకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

హాలియా : స్థానిక పీహెచ్‌సీలోని ఏఎన్‌ఎం, ఆశవర్కర్లకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు స్వస్తవ కేన్సర్ కేర్ హైదరాబాద్, రోటరీ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం వారికి కేన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వజ్రతేజ రైస్ మిల్లు మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిప్రోలు యాదగిరి, వైద్యులు, సిబ్బందికి భోజన వసతి కల్పించారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో స్వస్తవ కేన్సర్ కేర్ ఆస్పత్రి సెక్రటరీ డాక్టర్ చతుర్వేది, రోటరీ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, రేపాల అంతయ్య, గౌరు దయాకర్, కుక్కడపు రామ్మూర్తి, కుక్కడపు రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చలానా మొత్తాన్ని తగ్గించాలని వినతి

కొండమల్లేపల్లి : ఇళ్ల క్రమబద్ధీకరణ చలానా మొత్తాన్ని తగ్గించాలని అంబేడ్కర్ కాలనీకి చెందిన లబ్ధిదారులు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చలానా నగదును తగ్గించి తగిన న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు జ్యోతి, ఈదయ్య, జంగయ్య, సుగుణ తదితరులున్నారు.

పోలీస్ అవుట్‌పోస్టు లేక ఇబ్బందులు

- ఏరియా ఆస్పత్రిలో భద్రత కరువు
- నిత్యం వందలాది ఓపీ, ఐపీ నమోదు
- ఏర్పాటు చేయాలని పలుమార్లు వినతి
- స్పందించని అధికారులు


దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రి

దేవరకొండ : దేవరకొండ వంద పడకల ఆస్పత్రిలో పోలీసు అవుట్ పోస్టు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ ఆస్పత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. అంతేగాకుండా అత్యవసర కేసులు కూడా ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఇదిలా ఉంటే కోదాడ– జడ్చర్ల, కొండమల్లేపల్లి, పీఏపల్లి, చింతలపల్లి మండలాలు మీదుగా నాగార్జునసాగర్ – హైదరాబాద్ ప్రధాన రహదారులలో ప్రమాదాలు జరిగినప్పుడు ఆ క్షతగాత్రులనూ ఈ ఆస్పత్రికి తీసుకొస్తారు. అత్యవసర కేసుల కూడా నెలకు దాదాపు 100వరకు వస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు పేర్కొంటున్నారు. అయితే పోలీస్ అవుట్ పోస్టు లేకపోవడంతో పలు సందర్భాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. పలుమార్లు వైద్యులతో రోగుల బంధువులు వాగ్వాదానికి దిగారు. అలాగే రోగులకు సైతం భద్రత తగ్గింది. పోలీసు అవుట్ పోస్టు ఉంటే ఈ సమస్యలు ఉత్పన్నం కావు.

ఏర్పాటయ్యేనా?

ప్రాంతీయ ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాల్సి ఉండగా అది నేటికీ అమలుకు నోచుకోలేదు. ఆస్పత్రిలో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో ఆస్పత్రి వైద్యులు పోలీసు ఉన్నతాధికారులకు సైతం నివేదించారు. కానీ నేటికీ అవుట్ పోస్ట్ ఏర్పాటు అమలుకు నోచుకోలేదు. గతంలో పలు మార్లు వైద్య సిబ్బందితో రోగుల బంధువులు వాగ్వాదానికి దిగిన ఘటనలు కూడా అనేకం. అవుట్ పోస్ట్ ఏర్పాటు కాకపోవడంతో దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల పరిధిలో ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసులకు సైతం ప్రమాదాల్లో గాయపడిన వారి పూర్తి వివరాలు తెలవడం లేదు. ముఖ్యంగా ఎమ్ఎల్‌సి(మెడికో లీగల్ కేసులు)లో ఇబ్బందులు తప్పడం లేదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలి



దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు దిశగా అధికారులు చొరవ చూపాలి. అవుట్ పోస్ట్ ఏర్పాటుతో పలు సమస్యలు పరిష్కారమవుతాయి. అంతేగాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఆస్పత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న వారితో పాటు సిబ్బందికి సైతం భద్రత కల్పించనట్లవుతుంది. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రుల సమాచార సేకరణలో ఇబ్బందులు తొలగుతాయి.

– వంగూరి వెంకటేశ్వర్లు, దేవరకొండ

పలుమార్లు నివేదించాం



దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత పోలీసు శాఖ అధికారులకు ఇప్పటికే పలుమార్లు నివేదించాం. అవుట్ పోస్ట్ ఏర్పాటుతో మెడికో లీగల్ కేసులతో పాటు ఆస్పత్రి ఆవరణలో భద్రత మరింత మెరుగవుతుంది. ఇందుకుగాను పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– రాములునాయక్, సూపరింటెండెంట్

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


పెరిగిన పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో దివ్యాంగులకు పెరిగిన పెన్షన్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. ఆసరా అవసరమై దివ్యాంగులకు అందిస్తున్న మొత్తాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఫించన్ రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శర్మ, మారుపాకుల సురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్, గోరేటి పుల్లమ్మ, కుంభం శ్రీనివాస్‌గౌడ్, ముక్కమళ్ల బాలయ్య, తూం నాగార్జునరెడ్డి,రాజినేని వెంకటేశ్వర్‌రావు, టీవీఎన్‌రెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో గల అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో దెబ్బతిన్న అంతర్గత సీసీ రోడ్ల మరమ్మతులకు రూ.50లక్షలు, నూతనంగా నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి గాను ప్రభుత్వం రూ.30కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి పనులను 15రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు 22 పల్లె దవాఖానాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు గాను రూ.4.40కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ సమావేశంలో మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్‌అలీ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, లోకసాని తిరుపతయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి


పెద్దవూర : చలకుర్తి సంపదవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

పెద్దవూర : తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. గురువారం మండలంలోని చలకుర్తి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సంపదవనాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. చలకుర్తి గ్రామంలో రూ.44,07,960 లతో 25 ఎకరాలలో ఏర్పాటు చేసిన సంపదవనంలో 11,250 మొక్కలను నాటినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వన నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున నాటిన మొక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సంరక్షించాలని పేర్కొన్నారు. మండల హరితహారం లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

రెడ్డీస్ ల్యాబ్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి


డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ అధికారికి వినతిపత్రం అంజేస్తున్న బీజేపీ నాయకులు

త్రిపురారం : డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేపీ నాయకులు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సీటీఓ యునిట్–5 లో అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా గ్రామంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి రోజు స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. కంపెనీ నుంచి వెలువడే కలుషిత నీటి వల్ల భూగర్భ జలాలు కెమికల్ గా మారి కంపెనీ చుట్టపక్కల భూములు పంటల సాగుకు పనికిరావడం లేదని, అలాంటి పొలాలను గుర్తించి ప్రతి ఏటా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళ మోర్చా కార్యదర్శి సింగం జ్యోతి, బీజేపీ మండల కార్యదర్శి దామెర సంతోష్, గుండెబోయిన వెంకన్న, శక్తి కేంద్రం ఇంచార్జీ గండికోట గోపి, మహేశ్వరుపు వెంకన్న, కందుకూరి సైదులు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గద్దె దింపే వరకు పోరాడాలి


తిరుమలగిరి : లక్ష్మీపురం తండాలో మాట్లాడుతున్న నవీన్‌జీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపే వరకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కర్ణాటక బిజేపీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ నవీన్‌జీ అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా మండలంలోని లక్ష్మీపురంతండాలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అరాచకాలు ఎక్కువయ్యాయని, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు సమాధానం ఇస్తారని ఆయన తెలిపారు. అంతకుముందు ఆయన బిజేపీ నాయకులతో కలిసి రంగుండ్ల తండాలోని బుడియబాపు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పానుగోతు రవి నాయక్, కంకణాల నివేధితారెడ్డి, కొంపల్లి శ్రీనివాస్, చలమల వెంకట్‌రెడ్డి, పాండు నాయక్, మెండె అనీల్ కుమార్, భాస్కర్, పాండు, నాగేష్, శంకర్, రాంజి తదితరులు పాల్గొన్నారు.

బీసీలను విస్మరించిన కేసీఆర్


కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల బీఆర్‌ఎస్ మొదటి విడతలో 115మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, సీఎం కేసీఆర్ మొదటి నుంచి బీసీలను పూర్తిగా విస్మరిస్తున్నారని బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత అన్నారు. గురువారం కేసీఆర్ బీసీలపై అనుసరిస్తున్న వైఖరీని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో సాగర్ రోడ్డులో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్క విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొంరపిడత సురేష్‌యాదవ్, సైదమ్మ, ధనమ్మ, గణేష్, తరుణ్, వినయ్, చింటు తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ గురువారం సాగర్ రోడ్డులో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, మురళియాదవ్, జానపాటి రవి, జయరాజు, నీలకంఠం అంజయ్య ఉన్నారు.

తల్లి చెంతకు చిన్నారి


నిడమనూరులో అత్త భాగ్యమ్మనుంచి కూతురు ఆద్యను తీసుకుంటున్న తల్లి కావ్య

నిడమనూరు: భర్త చనిపోవడంతో కుమార్తెను నానమ్మ వద్ద ఉంచి తల్లిగారింటి వద్ద ఉన్న మహిళ.. గురువారం తిరిగి తన కుమార్తె తీసుకొని వెళ్లింది. వివరాలు.. మండల కేంద్రానికి చెందిన సింగి భాగ్యమ్మ భర్త ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. ఆమె ఇద్దరు కుమారులు ఉండగా.. అందులో ఒకరు రోడ్డు ప్రమాదంలో, మరొకరు బలవన్మరణానికి పాల్పడి మృతిచెందారు. భాగ్యమ్మ పెద్ద కుమారుడికి భార్య కావ్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కావ్య కుమారుడు సైతం అకస్మాత్తుగా మృతిచెందాడు. భర్త, కుమారుడు మృతిచెందడంతో కావ్య తన తల్లిగారింటి వద్ద ఉంటుంది. కావ్య కుమార్తె ఆద్యను నానమ్మ సింగి భాగ్యమ్మ సాకుతోంది. కాగా ఇటీవల తన కోడలు బిడ్డను వదిలేసి వెళ్లిందని, ఆమెను సాకడం తనకు భారంగా మారిందని, దాతలు సహాయం చేయాలని భాగ్యమ్మ కోరింది. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి తన వన్ చాలెంజ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ.25వేలు భాగ్యమ్మకు అందివ్వగా ఆ డబ్బులను ఆద్య పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఇది తెలుసుకున్న కావ్య నిడమనూరులో ఉంటున్న అత్త భాగ్యమ్మ వద్దకు వచ్చి గొడవకు దిగింది. తన కూతురు అనాథ కాదని, ఆమెను తన వెంట తీసుకెళ్తా అని చెప్పింది. దీనికి అత్త భాగ్యమ్మ అభ్యంతరం తెలపడంతో కావ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. గురువారం పెద్దల సమక్షంలో ఆద్యను తల్లికి అప్పగించాలని చెప్పడంతో కూతురును తీసుకొని కావ్య హైదరాబాద్‌లోని తన తల్లిగారింటికి వెళ్లింది. దీంతో భాగ్యమ్మ ఒంటరిగా మిగిలింది.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

చింతపల్లి : వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్ఐ సతీష్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్ లేని పది మోటారుసైకిల్ వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహన ధ్రువ పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో ఏఎస్ఐ చంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, సిబ్బంది స్వరూప్‌సింగ్, రాము, రవి తదితరులున్నారు.

28న వరుణహోమం

మిర్యాలగూడ : పట్టణంలోని మెయిన్‌బజార్‌లో శ్రీభ్రమరాంబదేవి సమేత శ్రీమల్లిఖార్జునస్వామి శివాలయంలో ఈ నెల 28న శ్రావణమాసం రెండో శనివారం రోజున వరుణయాగం (సహస్రఘటాభిషేకం) నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బండారు కుశలయ్య అన్నారు. గురువారం శివాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణచౌదరిలతోపాటు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి వరుణయాగం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శ్రీనివాస్, రంగా లింగయ్య, పైడిమర్రి సురేష్, కొండూరు రంగయ్య, రవికుమార్, లక్ష్మీనరసింహారావు, చిట్టిప్రోలు వెంకటసీతారామయ్య, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

గుర్రంపోడు : మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న రామాలయంకు బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితారెడ్డి రూ. లక్ష విరాళాన్ని గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక స్టేట్ సెక్రటరీ ఎమ్మెల్సీ నవీన్‌జి, చల్లమాల వెంకట్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు మామిడి వినోద్, మేకల నాగిరెడ్డి, యాదగిరిరెడ్డి, మేకల కోటిరెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

29న గద్దర్ సంస్మరణ సభ


సమావేశంలో పాల్గొన్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రముఖ జర్నలిస్టు జహీర్‌అలీఖాన్ సంస్మరణ సభను పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఈనెల 29న సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు పలు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. గురువారం రాత్రి అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ సంస్మరణ సభను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు, జర్నలిస్టులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త డాక్టర్ జాడీ రాజు, టీటీఎఫ్ నేత కస్తూరి ప్రభాకర్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరధనాయక్, రామయ్య, ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, కళాకారుడు దారం మల్లేష్‌యాదవ్, ప్రతాఫ్, గణేష్, బిక్షమయ్య, నగేష్ తదితరులున్నారు.

దాతల సేవలు అభినందనీయం


పెద్దగూడెంలో పోషకాహార చిక్కీలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం రవీందర్

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు మారం రవీందర్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దగూడెం జెడ్పీహెచ్‌ఎల్‌లో శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ చిక్‌బల్లాపూర్ ఆధ్వర్యంలో సద్గురు మధుసూదన్ సాయి జన్మదినం సందర్భంగా పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు పోషకాహార చిక్కీలు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో విద్యార్థులు పోషకాహార లోపానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేపాల అశోక్, ఎస్‌కే గౌసుద్దీన్, రామాంజిరెడ్డి పాల్గొన్నారు.

24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ధర్నా


సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

మిర్యాలగూడ అర్బన్ : ఎండిపోతున్న వరి పొలాలకు 24గంటలూ విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ గురువారం రైతులు పట్టణంలోని ఇందిరమ్మకాలనీ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు, కౌలురైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇవ్వక పోవడంతో పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం నిరంతర విద్యుత్ ఇచ్చి పంటలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న లక్ష్మణ్‌నాయక్

కొండమల్లేపల్లి : రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్‌లు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని క్రాంతి జూనియర్ కళాశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ కొండమల్లేపల్లి ఐదో మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణకు ప్రోత్సహిస్తూ బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షగా చేస్తునందని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ శాస్త్రీయ విద్యా విధానం కోసం నిరంతరం పోడుతుందన్నారు. అనంతరం 17 మందితో ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చరణ్, కొర్ర లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రమావత్ గోపి, రోహత్, వికాస్, రాకేశ్ మరికొంత మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి


కొప్పోలు జెడ్పీఉన్నత పాఠశాలలో సభ్యత్వాలు అందజేస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షంగౌడ్

గుర్రంపోడు : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పీఆర్‌టీయూ తెలంగాణ పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో మోడల్ స్కూల్, కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సభ్యత సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, యాదగిరిగౌడ్, గోపాల్, యాదగిరి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : పీఆర్టీయూఐ తెలంగాణ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన సదర్భంగా మాట్లాడారు. ఆయన వెంట హెచ్‌ఎం మంద సత్యనారాయణ, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల కృష్ణారెడ్డి, మారెడ్డి వెంకట్‌రెడ్డి, పోలె వెంకటయ్య, కొప్పు అంజయ్య, ఇమ్మడి పరమేశం, పిల్లుట్ల చంద్రశేఖర్, సంపత్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకాన్ని అర్హులకు కేటాయించాలి


ధర్నా చేస్తున్న ఊట్లపల్లి గ్రామస్తులు

మిర్యాలగూడ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని అర్హులైన పేదలకు కేటాయించాలని సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు దృష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకాన్ని వర్తించకుండా అనర్హులకు కేటాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు పథకాన్ని వర్తింపజేసి రూ.3లక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బట్టు వెంకన్న, బట్టు నాగయ్య, వీరబాబు, బొంగరాల కిరణ్, నాగరాజు, వెంకన్న, వెంకటాచారి, ఎస్‌కె.బాబు, బిక్కన్‌అలీ, నజీర్, సైదులు, బ్రహ్మాచారి, నాగరాజు, వేణు పాల్గొన్నారు.

టీడీపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మిర్యాలగూడ ఫంక్షన్ హాల్‌పైన నూతనంగా టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ శ్రీనివాస్, నసీరుద్దీన్‌బాబా, చిలకల వెంకన్న, గంధం శ్రీనివాస్, మచ్చ సైదులు, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, మధార్, రావిరాల నాగేందర్, రామారావు, అనంతరాములు, శంకర్‌రావు, రమేష్‌నాయక్, సయ్యద్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఏరియా ఆస్పత్రిలో భోజనం ప్యాకెట్ల పంపిణీ


భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : ఆల్‌మదీనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగుల సహాయకులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఉమర్ అఖిల మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రతి గురువారం రోగులకు, వారి సహాయకులకు భోజనం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా మహీదుద్దీన్, నరెందర్‌రెడ్డి, అస్లం, నాజీముద్దీన్, అయ్యూబ్, హఫీజ్, రఫియుద్దీన్, హఫీజ్ ఇంతియాజ్‌ఖాన్, మూనస్, అమీన్, అకీం, సజ్జు, నజీర్, ఆస్పత్రి సిబ్బంది నాగయ్య తదితరులున్నారు.